అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలి

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఈఓలు, డిప్యూటీ ఐఓఎస్‌లు, డీఈలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కార్యక్రమం కింద జిల్లాలోని 384 పాఠశాలల్లో పనులు చేపట్టగా.. ఇప్పటివరకు 235 స్కూళ్లలో పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 149 పాఠశాలల్లో పనులను త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ

● జోనల్ కమిషనర్ హేమంత్

బంజారాహిల్స్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ చేస్తే ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ బి.హేమంత్ అన్నారు. ఎన్‌ఎఫ్‌సీఎల్ నుంచి బంజారాహిల్స్ వరకు ఆయన ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్టా హరిప్రసాద్‌తో కలిసి రోడ్డును పరిశీలించారు. జంక్షన్‌లో ట్రాఫిక్ ఇబ్బందులకు గల కారణాలను అన్వేషించారు. పంజాగుట్ట నుంచి ఎన్‌ఎఫ్‌సీఎల్ చౌరస్తా మీదుగా బంజారాహిల్స్ వరకు ఫ్రీ లెఫ్ట్‌ను పగడ్బందీగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పంజాగుట్ట ట్రాఫిక్ పోలీసుస్టేషన్ వద్ద ఇప్పటికే సీజ్ చేసిన వాహనాలను తొలగించడంతో ఆ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించేందుకు పోలీసులతో కలిసి జీహెచ్‌ఎంసీ పనిచేస్తుందని తెలిపారు. ఫ్రీ లెఫ్ట్‌లు, జంక్షన్‌లను అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు.

నాగార్జున సర్కిల్ అభివృద్ధి, సుందరీకరణపై సమీక్ష

ఖైరతాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట నాగార్జున సర్కిల్ అభివృద్ధితో పాటు సుందరీకరణ పనులను 1.5 కోట్ల రూపాయలతో చేపట్టేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గురువారం జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, నగర ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డేతో పాటు జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పనులపై సమీక్షించారు. గతంలోనే ఓమారు పనులు ప్రారంభించేందుకు సిద్ధమైనా, రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడంతో ట్రాఫిక్ పోలీసులు పనులు నిలిపివేశారు. దీంతో వారి సూచనలు, సహకారంతో పనులను ప్రారంభించాలని అనురాగ్‌జయంతి సూచించారు. పాదచారులు నడిచేందుకు ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలని, చెన్నారెడ్డి చౌరస్తాను సుందరీకరించడంతో పాటు వీలైనంత వరకు అభివృద్ధి చేసే విషయమై టౌన్‌ప్లానింగ్, యూబీడీ, ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. ఇందులో సర్కిల్ 17 డీఈ చైతన్య పాల్గొన్నారు.

ఏఐ సామర్థ్యాలతో కొత్త ఆవిష్కరణలు

● ఏఐజీ, ఐఎస్‌బీతో ఒప్పందం



సుజాత కుమారస్వామికి ఒప్పంద పత్రాలను అందజేస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలోని వైద్యుల క్లినికల్ అనుభవాలకు ఏఐ సామర్థ్యాలను జోడించడం ద్వారా ఆరోగ్య సంరక్షణను పునర్వ్యవస్థీకరించే ఒక ప్రణాళిక కోసం ఏఐజీ ఆస్పత్రితో ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ) పరస్పర ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు గురువారం ఏఐజీ ఆస్పత్రిలో ఒప్పందంపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) పేరుతో రూపొందించే ఈ కార్యక్రమం కొత్త ఆవిష్కరణలు, పద్ధతులు, రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఎస్‌బీలోని పరిశోధన సంస్థ అయిన మాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (ఎంఐహెచ్‌ఎం) ఈ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామిగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, డిజిటల్ లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుజాత కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్‌ఎస్ శ్రేణుల నిరసన



బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఫిలింనగర్‌లో మహిళలతో కలిసి ధర్నా చేస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తదితరులు

బంజారాహిల్స్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి)



వెంగళరావునగర్ జవహర్ నగర్ ప్రధాన రహదారిలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ దేదీప్య, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు

- పంజాగుట్ట, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి)

భారీ గణపతి మట్టి పనులు ప్రారంభం



ఖైరతాబాద్ గణపతి పాదాల నుంచి మట్టి పనులను ప్రారంభిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ఖైరతాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక ఖైరతాబాద్ గణపతి విగ్రహం తయారీలో కీలక దశగా భావించే మట్టి పనులు గురువారం ప్రారంభమయ్యాయి. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి రెండు పాదాల నుంచి మట్టి పనులను ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌తో పాటు బీఆర్‌ఎస్ నేత బిల్డర్ రమేష్, టీపీసీసీ నేత మధుకర్‌యాదవ్, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మట్టి పనులతో రెండు రోజుల్లో ఖైరతాబాద్ గణపతికి ఒక రూపం రానుంది. ఇప్పటికే వెల్డింగ్ పనులు పూర్తి కాగా గురువారం సాయంత్రం వరకు స్టీలు వెల్డింగ్ పైనుంచి సన్నటి మెష్ వేసే పనులు పూర్తి చేసి మట్టిపనులను ప్రారంభించారు. గురువారం సాయంత్రం శ్రీ పంచముఖ మహాశక్తి గణపతి విగ్రహనమూనాను ఆవిష్కరిస్తామని ఉత్సవ కమిటీ ప్రకటించినా, అనివార్య కారణాల వల్ల నమూనా విడుదలను శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు వాయిదా వేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇతర ప్రముఖులు నమూనాను ఆవిష్కరించనున్నట్లు కమిటీ ప్రతినిధులు సందీప్‌రాజ్, రాజ్‌కుమార్, మహేష్‌యాదవ్, వీణామాధురి, బాల్‌కుమార్ తదితరులు తెలిపారు.

మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలను చేపట్టాలి



నిరసన కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి వెంకటస్వామి తదితరులు

కవాడిగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టి వారికి న్యాయం చేయాలని మోడల్ స్కూల్ టీచర్స్ జేఏసీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పదకొండు సంవత్సరాలుగా బదిలీలు లేవని, చాలామంది ఉపాధ్యాయులు అనారోగ్యంతో చనిపోయారని పేర్కొన్నారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన, ఆవేదన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ.. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. జేఏసీ నేతలు అరవింద్‌గోష్, గోపీనాథ్, కె.సాయిచరణ్, రాజశ్రీ, ఎండీ ఇర్షద్ అలీ, సాజిద్, శివప్రసాద్, రవీందర్, ఏవీ ప్రసాద్, అంజనేయులు, రజని, లత మాట్లాడారు. 11 సంవత్సరాలుగా బదిలీలు లేక కుటుంబసభ్యులకు దూరంగా ఒకే పాఠశాలలో పనిచేసే వారిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

1175 మంది చిన్నారులను కాపాడిన అధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాల కార్మికులను కాపాడేందుకు పోలీసులు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 10వ ఎడిషన్‌లో హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో మొత్తం 1175 మంది చిన్నారులను రక్షించారు. కార్మిక శాఖ, రెవెన్యూ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్‌లైన్, పోలీసులు, ఎన్‌జీఓలు సంయుక్తంగా జూలై 1 నుంచి జూలై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 25 బృందాలు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 524మంది పిల్లలను కాపాడారు. వీరిలో 481 మంది బాలురు, 43మంది బాలికలు ఉన్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారు 317 మంది కాగా.. మిగతా 207 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారని పోలీసులు తెలిపారు. పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై 20 కేసులు నమోదు చేశామని, మిగతా వారికి రూ.11.21 లక్షలు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

సైబరాబాద్ పరిధిలో 618 మంది..

ఆపరేషన్ ముస్కాన్‌లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 బృందాలుగా ఏర్పడ్డ అధికారులు 651 మంది చిన్నారులను కాపాడారు. వీరిలో 618 మంది బాలురు, 33 మంది బాలికలు ఉన్నారు. వీరిలో నలుగురు బాలురు, ఏడుగురు బాలికలు భిక్షాటన చేస్తుండగా అధికారులు గుర్తించారు. మిగతా 614 మంది బాలురు, 26 మంది బాలికలను వెట్టి చాకిరి నుంచి అధికారులు కాపాడారని సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కె.సృజన తెలిపారు.

డ్రగ్స్, మనీలాండరింగ్ కేసుల పేరుతో..

మహిళను బెదిరించి రూ. 40 లక్షలు కాజేత

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): హత్య, డ్రగ్స్ సరఫరా, మనీలాండరింగ్ కేసుల పేరుతో సైబర్ నేరగాళ్లు మహిళను బెదిరించి రూ. 40 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన మహిళ(40)కు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. ఫెడెక్స్ సంస్థ నుంచి ఫోన్ చేస్తున్నామని పరిచయం చేసుకున్న అతడు మీ పేరున ఉన్న పార్సిల్‌లో ఎండీఎంఏ డ్రగ్ ఉందని, దీనిపై కేసు నమోదైందని చెప్పాడు. దీనిపై ముంబై పోలీసులతో మాట్లాడమని ఫోన్ కలిపాడు. ఫోన్‌లో మాట్లాడిన వ్యక్తి తాను ముంబై క్రైం బ్రాంచ్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. మీపై హత్య కేసు, డ్రగ్స్ సరఫరా, మనీలాండరింగ్ కేసులు నమోదయ్యాయని చెప్పాడు. దానికి సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లు కూడా చూపించాడు. ఈ కేసులో మీతోపాటు కుటుంబ సభ్యులను కూడా అరెస్ట్ చేస్తామని, వారి బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తామని భయపెట్టాడు. కుటుంబం మొత్తం జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించాడు. కేసు నుంచి బయట పడాలంటే రూ. 40 లక్షలు ఖర్చవుతుందని చెప్పాడు. మహిళను బెదించి తన ఖాతాలోకి డబ్బు బదిలీ చేయించుకున్నాడు. తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు ఆన్‌లైన్‌లో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

టెకీపై అత్యాచారం కేసులో రెండో నిందితుడికి రిమాండ్

వనస్థలిపురం, ఆగస్టు 1(ఆంధ్ర జ్యోతి): వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో రెండో నిందితుడు మునగాల శివాజీరెడ్డి అలియాస్ చింటూరెడ్డిని బుధవారం అర్ధరాత్రి గుంటూరు జిల్లా చిలుకలూరిపేటలో పోలీసులు అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని గురువారం రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి తన కార్యాలయంలో మాట్లాడుతూ జాబ్‌వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ట్రీట్ ఇస్తున్న సమయంలో సదరు ఉద్యోగినికి బలవంతంగా మద్యం తాగించి అపస్మారక స్థితిలోకి వెళ్లగానే గౌతమ్‌రెడ్డి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం అతని స్నేహితుడు శివాజీరెడ్డిని రప్పించి యువతిపై అత్యాచారం చేయించాడు. తీవ్ర రక్తస్రావమైన యువతి స్పృహలోకి వచ్చిన సమయంలో హోటల్ గదిలో ఉన్న గౌతమ్‌రెడ్డి, శివాజీరెడ్డిలను చూసి కేకలు వేయడంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎడ్ల గౌతమ్ రెడ్డిని మంగళవారమే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా.. పరారీలో ఉన్న మరో నిందితుడు శివాజీ రెడ్డిని బుధవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఏసీపీ కాశీరెడ్డి తెలిపారు.

పెట్టుబడి పేరుతో మోసం

● ముఠాలోని మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.6.05కోట్ల మోసానికి పాల్పడ్డ ఓ ముఠాలోని ఇద్దరు సైబర్ నేరగాళ్లను ఇదివరకే అరెస్ట్ చేయగా పరారీలో ఉన్న మరో ఇద్దరిని రాచకొండ సైబర్ క్రైం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధవరం వంశీ కృష్ణారావు (35), తాటిపల్లి రాకేష్ (28), ధవళేశ్వరపు నవీన్‌కుమార్ (37), జెట్టి ఫణికుమార్ (34)లు ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ప్రచారం చేసుకున్నారు. ఆసక్తి చూపిన వారిని ఆర్7322 టీమ్ హార్వే పేరుతో టెలీగ్రాం గ్రూపులో యాడ్ చేశారు. పెట్టుబడి పెట్టిన వారికి ముందుగా కొంత మొత్తం లాభం వచ్చినట్లు చూపేవారు. డబ్బు తన ఖాతాల్లో వేయించుకొని, యాప్‌లో డబ్బు పెట్టుబడి పెట్టినట్లు చూపేవారు. ఇలా పలువురిని మోసం చేసి రూ.6.05 కోట్లు వసూలు చేశారు. లాభాలు వచ్చినట్లు యాప్‌లో చూపినా, డబ్బు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకపోవడం... మోసగాళ్లు స్పందించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న రాచకొండ సైబర్ క్రైం పోలీసులు జూలై 24న మాధవరం వంశీకృష్ణారావు, తాటిపల్లి రాకేష్‌లను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ధవళేశ్వరపు నవీన్ కుమార్, జెట్టి ఫణికుమార్‌లను గురువారం అరెస్ట్ చేశామని సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు తెలిపారు.

స్నేహితుడి భార్యను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

యూసుఫ్‌గూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడి భార్యను వేధిస్తున్న యువకుడిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ ప్రాంతంలో నివసించే ఓ యువతి రెండేళ్ల క్రితం ఓ యువకుడిని వివాహం చేసుకుంది. గతేడాది డిసెంబరు 1న భర్త స్నేహితుడు సనత్‌నగర్‌కు చెందిన నిఖిల్ ఆమెకు పరిచయమయ్యాడు. ఈ నేపథ్యంలోనే నిఖిల్ ఆమెకు తరచూ మెసేజ్‌లు పెడుతూ ప్రేమ ప్రపోజల్ చేశాడు. దీంతో ఆమె నిఖిల్‌తో కొన్ని రోజులు ప్రేమగా ఉన్నప్పటికీ అతని ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో ఇటీవల దూరం పెట్టింది. దీంతో నిఖిల్ ఆమెను దుర్భాషలాడుతూ బెదిరింపులకు గురిచేశాడు. దీంతో ఆ మహిళ గురువారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్‌స్టేషన్ నుంచి దొంగ పరార్

యూసుఫ్‌గూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చిన ఓ నిందితుడు పరారైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మహేంద్ర అనే వ్యక్తి తమ ప్రాంతంలో దొంగతనానికి పాల్పడిన ఓ వ్యక్తిని పట్టుకుని బుధవారం మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. ఎస్‌హెచ్‌ఓ విచారణ చేయగా తన పేరు వికాస్ అని నేపాల్‌కు చెందిన వాడినని తెలిపాడు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డు, ఫోన్ లేదు. అతనిని విజయకుమార్ అనే హెచ్‌సీకి అప్పగించారు. అయితే, పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో ఆ పనిలో సిబ్బంది ఉండగా నిందితుడు పరారయ్యాడు. పోలీసులు గాలించినా అతడి ఆచూకీ లభించలేదు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

6న గద్దర్ ప్రథమ వర్ధంతి

పంజాగుట్ట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజాయుద్ధనౌక గద్దర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని, ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తామని పలువురు వక్తలు అన్నారు. గద్దర్‌ను మర్చిపోవడం సాధ్యం కాదని, ఆయన పాట జనంలో సజీవంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఛైర్మన్ గుమ్మడి సూర్యకిరణ్ అధ్యక్షతన గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గద్దర్ ప్రథమ వర్ధంతి సభ పోస్టర్‌ను తెలంగాణ మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి వెంకట్‌రెడ్డి, వేములపాటి అజయ్, సీఎల్ యాదగిరి, ఏపూరి సోమన్న, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, తదితరులు ఆవిష్కరించారు. ఈ నెల 6న గద్దరన్న యాదిలో రవీంద్రభారతిలో నిర్వహించనున్న కార్యక్రమానికి దేశవ్యాప్తంగా అభిమానులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ రాసిన రెండు పుస్తకాలను కూడా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ పరశురాం, యశ్పాల్, రచయిత జలజ పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం.. 7న చలో అమృత్‌సర్

పంజాగుట్ట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు పెట్టి బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈనెల 7న చలో అమృత్‌సర్ పేరుతో నిర్వహించనున్న అఖిల భారత 9వ ఓబీసీ జాతీయ మహాసభల పోస్టరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఈనెల 7న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో జరగనున్న అఖిలభారత 9వ జాతీయ ఓబీసీ మహాసభలకు రాష్ట్రం నుంచి వేలాదిమంది బీసీ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు రమ, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు రామరాజు, వెంకటేష్‌గౌడ్, సాయికిరణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

7న ఇందిరాపార్కు వద్ద బీసీల సత్యాగ్రహ దీక్ష

పంజాగుట్ట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సర్కారు నిర్లక్ష్యానికి నిరసనగా మండల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7న ఇందిరాపార్కు వద్ద బీసీల సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ, కుల సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రాల్లోనూ ఈ నెల 4 నుంచి 20వ తేదీ వరకు సత్యాగ్రహ దీక్షలు చేపడతామని అన్నారు.

నేడు సీఎం సభకు హాజరుకావాలి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభకు హాజరుకావాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి కోరారు. గత తొమ్మిదేళ్లుగా పదోన్నతులు లేక, ఆరేళ్లుగా బదిలీలు జరగక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5500 ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని సీఎంను కోరారు.

రెండు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి: సీఐటీయూ

ఎర్రగడ్డ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జూన్, జూలై వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్ డిమాండ్ చేశారు. పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినెలా 7వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఓం ప్రకాష్, శ్రీధర్, లింగయ్య, బాలు, భాగ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్ ఇండియా ప్రదర్శన



ప్రదర్శనలో ఉత్పత్తులను చూస్తున్న మహిళలు

బంజారాహిల్స్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ సత్యసాయినిగమాగమం ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో పేరిట కొనసాగుతున్న వస్త్ర ప్రదర్శన వస్త్ర ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఎక్స్‌పోలో వివాహాది శుభకార్యాలకు, పండుగలకు ఉపయోగపడే మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ఆగస్టు 5 వరకు కొనసాగుతుందని, ప్రవేశం ఉచితమని నిర్వాహకులు తెలిపారు.



మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఖైరతాబాద్ అధ్యక్షుడు కుమార్ మాదిగ, జాతీయ నాయకులు ప్రకాష్ మాదిగ, వెంకటేష్ మాదిగ, శివ, నర్సింగ్‌రావు, శంకర్ తదితరులు



ఎర్రగడ్డలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణకుమార్, దళిత నాయకులు

వర్గీకరణపై సుప్రీం తీర్పు.. నేతల హర్షం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పలు పార్టీలు, ప్రజా సంఘాల నేతలు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకొన్నారు.

- బంజారాహిల్స్/ఖైరతాబాద్/ఎర్రగడ్డ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి)



ఎల్లారెడ్డిగూడలో అంబేడ్కర్‌లో విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు బంగారు ప్రశాంత్, కైలాష్‌నాథ్ మార్తాండ్ తదితరులు



ప్రతాప్‌నగర్ బస్తీలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి మిఠాయిలు పంచుతున్న యువజన విభాగం అధ్యక్షుడు శివ మాదిగ తదితరులు



వివరాలు వెల్లడిస్తున్న వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, పక్కన ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి (సర్కిల్‌లో నిందితుడు శివాజీరెడ్డి)

టెకీ యువతిపై అత్యాచారం కేసులో..

రెండో నిందితుడికి రిమాండ్

వనస్థలిపురం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో రెండో నిందితుడు మునగాల శివాజీరెడ్డి అలియాస్ చింటూరెడ్డిని బుధవారం అర్ధరాత్రి గుంటూరు జిల్లా చిలుకలూరిపేటలో పోలీసులు అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని గురువారం రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి తన కార్యాలయంలో మాట్లాడుతూ జాబ్‌వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి చిన్ననాటి స్నేహితుడైన ఎడ్ల గౌతమ్‌రెడ్డి ట్రీట్ ఇవ్వమని కోరాడు. ట్రీట్ ఇస్తున్న సమయంలో సదరు ఉద్యోగినికి బలవంతంగా మద్యం తాగించి అపస్మారక స్థితిలోకి వెళ్లగానే గౌతమ్‌రెడ్డి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం అతని స్నేహితుడు శివాజీరెడ్డిని రప్పించి యువతిపై అత్యాచారం చేయించాడు. తీవ్ర రక్తస్రావమైన యువతి స్పృహలోకి వచ్చిన సమయంలో హోటల్ గదిలో ఉన్న గౌతమ్‌రెడ్డి, శివాజీరెడ్డిలను చూసి కేకలు వేయడంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎడ్ల గౌతమ్ రెడ్డిని మంగళవారమే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా.. పరారీలో ఉన్న మరో నిందితుడు శివాజీరెడ్డిని బుధవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఏసీపీ కాశీరెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరితగతిన పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన మీర్‌పేట్ డీఐ వై.గౌరీనాయుడుతో పాటు ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో

1175 మంది చిన్నారులను కాపాడిన అధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాల కార్మికులను కాపాడేందుకు పోలీసులు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 10వ ఎడిషన్‌లో హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో మొత్తం 1175 మంది చిన్నారులను రక్షించారు. కార్మిక శాఖ, రెవెన్యూ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ లైన్, పోలీసులు, ఎన్‌జీఓలు సంయుక్తంగా జూలై 1 నుంచి జూలై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 25 బృందాలు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 524 మంది పిల్లలను కాపాడారు. వీరిలో 481 మంది బాలురు, 43మంది బాలికలు ఉన్నారు. వీరిలో తెలంగాణకు చెందిన వారు 317 మంది కాగా.. మిగతా 207 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారని పోలీసులు తెలిపారు. పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై 20 కేసులు నమోదు చేశామని, మిగతా వారికి రూ.11.21 లక్షలు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

సైబరాబాద్ పరిధిలో 618 మందిని..

ఆపరేషన్ ముస్కాన్‌లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 11 బృందాలుగా ఏర్పడ్డ అధికారులు 651 మంది చిన్నారులను కాపాడారు. వీరిలో 618 మంది బాలురు, 33 మంది బాలికలు ఉన్నారు. వీరిలో నలుగురు బాలురు, ఏడుగురు బాలికలు భిక్షాటన చేస్తుండగా అధికారులు గుర్తించారు. మిగతా 614 మంది బాలురు, 26 మంది బాలికలను వెట్టిచాకిరి నుంచి అధికారులు కాపాడారని సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కె.సృజన తెలిపారు.

పెట్టుబడి పేరుతో మోసం

ముఠాలోని మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.6.05కోట్ల మోసానికి పాల్పడ్డ ఓ ముఠాలోని ఇద్దరు సైబర్ నేరగాళ్లను ఇదివరకే అరెస్ట్ చేయగా పరారీలో ఉన్న మరో ఇద్దరిని రాచకొండ సైబర్ క్రైం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాధవరం వంశీ కృష్ణారావు (35), తాటిపల్లి రాకేష్ (28), ధవళేశ్వరపు నవీన్‌కుమార్ (37), జెట్టి ఫణికుమార్ (34)లు ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ప్రచారం చేసుకున్నారు. ఆసక్తి చూపిన వారిని ఆర్7322 టీమ్ హార్వే పేరుతో టెలీగ్రాం గ్రూపులో యాడ్ చేశారు. పెట్టుబడి పెట్టిన వారికి ముందుగా కొంత మొత్తం లాభం వచ్చినట్లు చూపేవారు. డబ్బు తన ఖాతాల్లో వేయించుకొని, యాప్‌లో డబ్బు పెట్టుబడి పెట్టినట్లు చూపేవారు. పలువురిని మోసం చేసి రూ.6.05 కోట్లు వసూలు చేశారు. లాభాలు వచ్చినట్లు యాప్‌లో చూపినా, డబ్బు విత్‌డ్రా చేసుకునే అవకాశం లేకపోవడం...మోసగాళ్లు స్పందించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసుకున్న రాచకొండ సైబర్ క్రైం పోలీసులు జూలై 24న మాధవరం వంశీకృష్ణారావు, తాటిపల్లి రాకేష్‌లను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ధవళేశ్వరపు నవీన్ కుమార్, జెట్టి ఫణికుమార్‌లను గురువారం అరెస్ట్ చేశామని సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు తెలిపారు.

ఇన్‌స్పెక్టర్ పరశురాంకు నగదు రివార్డ్



కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి నుంచి నగదు రివార్డు అందుకుంటున్న ఇన్‌స్పెక్టర్ పరశురాం

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరిట యువతిపై లైంగిక దాడికి పాల్పడి, రెండు రోజుల క్రితం దేశం వదిలి పారిపోతున్న నిందితుడిని చాకచక్యంగా అరెస్ట్ చేసిన మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌కు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి క్యాష్ రివార్డ్‌ను అందజేస్తూ సత్కరించారు. గురువారం బషీర్‌బాగ్‌లోని పాత కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ రివార్డ్‌ను కమిషనర్ అందజేశారు. ఇన్‌స్పెక్టర్ పరశురాం, ఎసైలు పరదేశీ జాన్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు సంతోష్, మహేష్, వంశీకృష్ణ, రుషి చరణ్‌లకు కూడా కమిషనర్ నగదు రివార్డ్ అందజేస్తూ అభినందించారు.

ఎల్బీనగర్‌లో హెరాయిన్ పెడ్లర్ అరెస్ట్

- 30 గ్రాముల హెరాయిన్, సెల్‌ఫోన్ స్వాధీనం

కొత్తపేట: ఎల్బీనగర్‌లో పాత హెరాయిన్ పెడ్లర్‌ను ఎస్ఓటీ, లా అండ్ ఆర్డర్ ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద హెరాయిన్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ బర్మార్ జిల్లా సిధసావ హర్నియాన్ గ్రామానికి చెందిన విక్రమ్‌కుమార్ అలియాస్ విక్రమ్ గోయల్(28) 2021లో డిగ్రీ పూర్తి చేశాడు. తర్వాత సికింద్రాబాద్‌కు మకాం మార్చి మోండా మార్కెట్‌లోని భవానీ రెస్ట్ రూమ్స్‌లో ఉంటూ రాపిడో బాయ్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. జల్సాలకు అలవాటుపడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని డ్రగ్ పెడ్లర్‌గా మారాడు. బర్మార్ జిల్లా బాంద్ గ్రామం దోరిమానకు చెందిన దినేష్‌కుమార్ వద్ద అతడు డ్రగ్స్ కొనుగోలు చేసేవాడు. డ్రగ్స్‌ను అతడు రైల్లో నగరానికి తీసుకువచ్చేవాడు. రాపిడో బాయ్‌గా పనిచేస్తుండడంతో ఎవరికీ అనుమానం రాకుండా బైక్‌పై తిరుగుతూ డ్రగ్స్ వినియోగించే వారికి హెరాయిన్‌ను ఎక్కువ ధరకు విక్రయించేవాడు. గత నెల ఎస్ఓటీ పోలీసులు సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో నమోదైన డ్రగ్స్ - ఎన్‌డీపీఎస్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి 40 గ్రాముల హెరాయిన్ స్వాధీనం చేసుకున్నారు. అదే కేసులో మరో నిందితుడైన విక్రమ్‌కుమార్ పరారీలో ఉన్నాడని గుర్తించిన పోలీసులు నిఘా పెట్టి ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. అతడి వద్ద రూ. 4లక్షలు విలువ చేసే 30 గ్రాముల హెరాయిన్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.

కష్టపడేతత్వంతో అంతిమ విజయం

- సినీనటుడు మురళీమోహన్



బ్రోచర్ ఆవిష్కరణలో మురళీమోహన్, సుఖబోధానంద తదితరులు

హరిహర కళాభవన్, ఆగస్ట్ 1 (ఆంధ్రజ్యోతి): ఏ రంగంలోనైనా అంతిమ విజయానికి కష్టపడేతత్వంతోనే సాధ్యమని ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్, హరిహర కళాభవన్‌లో గురువాం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కోసం మూడు రోజుల ఉచిత వ్యక్తిత్వ శిక్షణా శిబిరం ప్రారంభమయింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ జ్యోతిప్రజ్వలన గావించి, బ్రోచర్‌ను ఆవిష్కరించి, అనంతరం ప్రసంగిస్తూ కష్టపడే తత్వంతోనే అంతిమ విజయం సాధ్యమని పేర్కొన్నారు. లక్ష్యం ఏర్పరుచుకుని శ్రమించాలని, తనకి ఎటువంటి అండదండలు లేకుండానే శ్రమతోనే అంతిమ విజయం సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోగలిగానని తెలిపారు. సమయం వృధా చేసుకోవద్దని, క్రమశిక్షణ, చెడు అలవాట్లకి దూరంగా వుంటూ జీవితం కొనసాగించాలని పేర్కొన్నారు. అపజయాలకి నిరాశపడవద్దని, రెట్టించిన ఉత్సాహంతో శ్రమించి లక్ష్యం చేరుకోవాలని సూచించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు స్వామి సుఖబోదానంద, సత్యవాణి (భారతీయం) సుధీర్ సంద్రా, సినీనటుడు ప్రదీప్, చొక్కాపు వెంకటరమణ, ప్రొఫెసర్. విశ్వనాథం, అప్పల ప్రసాద్, ఎస్.వైకుంఠ రావులు తమ అనుభవాలు, జ్ఞాపకాలు పంచుకుంటు చేసిన ప్రసంగాలు ఉత్తేజ భరితంగా స్ఫూర్తిదాయకంగా ఆకట్టుకున్నాయి. ప్రయోజనాత్మకంగా ప్రభావ వంతంగా జీవించాలని, పద సంపద, భావ సంపద పెంపొందించుకోవాలని, పుస్తక పఠనం నిత్యజీవితంలో భాగస్వామం చేసుకోవాలని, క్రమశిక్షణ, కష్టపడే తత్వం అలవర్చుకోవాలని, సమాజ సేవలో చురుగ్గా పాలు పంచుకోవాలని హితవు పలికారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షుడు గంపా నాగేశ్వరరావు మాట్లాడుతు మూడురోజుల పాటు వివిధ రంగాలలో నిపుణులచే నిరుద్యోగ యువత కోసం వ్యక్తిత్వ శిక్షణా తరగతులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు గావించినట్లు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని విభిన్న ప్రాంతాల నుంచి వచ్చిన వారితో కళాభవన్ కిటకిటలాడింది. శుక్రవారం ఉదయం 10.30కి మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించనున్నట్లు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న ఆరెకటిక సంఘం సభ్యులు

బొల్లారంలో స్లాటర్‌హౌస్‌ను ప్రారంభించాలి

తిరుమలగిరి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆరె కటికల జీవనోపాధిని మెరుగుపరచాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనుంజయచారి, పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగర ఆరెకటిక సంఘం సభ్యులు బొల్లారంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరెకటిక సామాజికవర్గానికి జీవనోపాధిని కల్పించడానికి బొల్లారంలో గతంలో మూసివేసిన స్లాటర్ హౌస్‌ను వెంటనే ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. స్లాటర్ హౌజ్ మూసివేయడంతో ఎంతో మంది ఆర్యకటికలు జీవనోపాధిని కోల్పోయారని వారు అన్నారు. బొల్లారంలోని స్లాటర్ హౌస్‌ను ఓపెన్ చేస్తే అదే సామాజికవర్గానికి చెందిన వారు వారి జీవనోపాధిని మెరుగుపరుచుకుంటారని అన్నారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి కూడా విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకర్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



శాంతియుత నిరసన, ఆవేదన కార్యక్రమంలో మోడల్ స్కూల్ జేఏసీ నేతలు, ఉపాధ్యాయులు

మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలను చేపట్టాలి

- సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తా
- కత్తి వెంకటస్వామి

కవాడిగూడ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టి వారికి న్యాయం చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ జేఏసీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పదకొండు సంవత్సరాలుగా బదిలీలు లేవని, చాలామంది ఉపాధ్యాయులు అనారోగ్యంతో చనిపోయారని పేర్కొన్నారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన, ఆవేదన కార్యక్రమం నిర్వహించారు. దీనికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. జేఏసీ నేతలు అరవింద్‌గోష్, గోపీనాథ్, కె.సాయిచరణ్, రాజశ్రీ, ఎండి.ఇర్షద్ అలీ, సాజిద్, శివప్రసాద్, రవీందర్, ఏవీ ప్రసాద్, ఆంజనేయులు, రజని, లత మాట్లాడారు. 11 సంవత్సరాలుగా బదిలీలు లేక కుటుంబసభ్యులకు దూరంగా ఒకే పాఠశాలలో పనిచేసే వారిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

నేటి సీఎం సభకు హాజరుకావాలి : పీఆర్‌టీయూ

హైదరాబాద్ సిటీ: ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు ఎల్‌బీ స్టేడియంలో శుక్రవారం జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభకు హాజరుకావాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి కోరారు. గత తొమ్మిదేళ్లుగా పదోన్నతులు లేక, ఆరేళ్లుగా బదిలీలు జరగక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5500 ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని సీఎంను కోరారు.



గద్దర్ వర్ధంతి సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, వెంకట్‌రెడ్డి, గుమ్మడి సూర్యకిరణ్, తదితరులు

6న గద్దర్ ప్రథమ వర్ధంతి సభ

పంజాగుట్ట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజాయుద్ధనౌక గద్దర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని, ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తామని పలువురు వక్తలు అన్నారు. గద్దర్‌ను మర్చిపోవడం సాధ్యం కాదని, ఆయన పాట జనంలో సజీవంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ గుమ్మడి సూర్యకిరణ్ అధ్యక్షతన గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గద్దర్ ప్రథమ వర్ధంతి సభ పోస్టర్‌ను తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి వెంకట్‌రెడ్డి, వేములపాటి అజయ్, సీఎల్ యాదగిరి, ఏపూరి సోమన్న, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, తదితరులు ఆవిష్కరించారు. ఈనెల 6న గద్దరన్న యాదిలో రవీంద్రభారతిలో నిర్వహించనున్న కార్యక్రమానికి దేశవ్యాప్తంగా అభిమానులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ రాసిన రెండు పుస్తకాలను కూడా అవిష్కరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ పరశురాం, యశ్పాల్, రచయిత జలజ, తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ సమస్యలను పరిష్కరించాలి

- రక్షణ శాఖ ఉన్నతాధికారులకు రామకృష్ణ వినతి



రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ రాజేశ్వరన్‌కు వినతి పత్రం అందజేస్తున్న రామకృష్ణ

సికింద్రాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కేంద్ర రక్షణశాఖ ఉన్నతాధికారులను కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ కోరారు. ఈమేరకు ఢిల్లీలో గురువారం రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ (కంటోన్మెంట్స్) రాజేశ్వరన్, అదనపు డీజీ సోనమ్ యాంగ్డోల్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. నూతన భవన నిర్మాణ నిబంధనలు అమలు చేయాలని, సర్వీసు చార్జీల బకాయిలను విడుదల చేయాలని, బీఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రవేశపెట్టాలని, రక్షణ శాఖ భూముల పక్కనే ఉన్న పౌర ప్రాంతాల్లో దేవాలయాల కోసం ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేయాలని, భూ మార్పిడి విధానం అవలంబించడం ద్వారా ఏ-1, బీ-4 తదితర రక్షణ శాఖ భూముల్లోని మురికివాడల ప్రజలకు పునరావాసం కల్పించాలని ఆయన కోరారు. కంటోన్మెంట్ సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక గ్రాంటును విడుదల చేయాలని, రెండు స్కైవేలకు ప్రతిపాదిత రోడ్డు వెడల్పును ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని తగ్గించాలని ఆయన కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే తమ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, స్పందించాలని రామకృష్ణ కోరారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

బౌద్ధనగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా శాసన సభ్యుల పట్ల సీఎం అనుచితవ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా గురువారం సీతాఫల్‌మండి చౌరస్తాలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు కార్పొరేటర్లు సామలహేమ (సీతాఫల్ మండి) కందిశైలజ (బౌద్ధనగర్) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కొద్దిసేపు పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మను పెట్రోల్ పోసి తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలకుంట హరి, కందినారాయణ, కరాటేరాజు, బెజ్జంకి రాజేష్, సునీల్‌ముదిరాజ్, జాకీర్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.



తుకారాంగేట్ చౌరస్తాలో సంతకాల సేకరణ

సిటీ బస్సులను పెంచాలని కోరుతూ సంతకాల సేకరణ

అడ్డగుట్ట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): సిటీ బస్సులను పెంచాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం సీపీఎం నాయకుడు అజయ్‌బాబు నేతృత్వంలో తుకారాం గేట్ చౌరస్తాలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ మల్లేష్, డానియల్, నవీన్, ప్రేమలత, లక్ష్మిలు పాల్గొన్నారు.



ప్రమాదకర రైల్వేగోడను పరిశీలిస్తున్న మర్రి పురూరవ రెడ్డి

రైల్వే ప్రహరీగోడ సమస్య పరిష్కారానికి కృషి

పద్మారావునగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రమాదకరంగా, కూలటానికి సిద్ధంగా ఉన్న రైల్వే ప్రహరీగోడ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ నాయకుడు మర్రి పురూరవరెడ్డి అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని బండమైసమ్మనగర్‌లో ప్రమాదకరంగా ఉన్న ప్రహరీగోడను బీజేపీ, స్థానిక నాయకులతో కలసి గురువారం యువ నాయకులు మర్రి పురూరవరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రమాదకర ప్రహరీగోడను తాను పరిశీలించానని, రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తేవడం ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, లేనిపక్షంలో కేంద్ర రైల్వే మంత్రిని స్వయంగా కలసి సమస్యను విన్నవిస్తానని తెలిపారు. నాయకులు సత్యనారాయణ, కుర్మ శంకర్, వెంకటేశ్, శ్రీనివాస్, యాదగిరి, అంబాల ఈశ్వర్, గుంటి సత్యనారాయణలు పాల్గొన్నారు.



అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేను అవమానపరిచేవిధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ గురువారం అడ్డగుట్టలో అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన అనంతరం సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
-అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

మోండా మార్కెట్‌లో ఆమ్రపాలి..!

- సామాన్యురాలిలా పర్యటన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట గురువారం సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో ఆకస్మికంగా పర్యటించారు. సామాన్యురాలిలా మార్కెట్‌కు వెళ్లిన ఆమె అక్కడి పరిస్థితిని పరిశీలించారు. వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు. అవసరమైన సదుపాయాల గురించి, వర్షాకాలంలో పడుతోన్న ఇబ్బందులపై ఆరాతీశారు. కొందరు వ్యాపారులతో సరదాగా మాట్లాడుతూ.. కూరగాయల ధరలు తెల్సుకున్నారు.



ఒప్పంద పత్రాలను సుజాత కుమారస్వామికి అందజేస్తున్న డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

ఏఐ సామర్థ్యాలతో కొత్త ఆవిష్కరణలు

- ఏఐజీ, ఐఎస్‌బీతో ఒప్పందం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలోని వైద్యుల క్లినికల్ అనుభవాలకు ఏఐ సామర్థ్యాలను జోడించడం ద్వారా ఆరోగ్య సంరక్షణను పునర్వ్యవస్థీకరించే ఒక ప్రణాళిక కోసం ఏఐజీ ఆస్పత్రితో ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ) పరస్పర ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు గురువారం ఏఐజీ ఆస్పత్రిలో ఒప్పందంపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు.

ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) పేరుతో రూపొందించే ఈ కార్యక్రమం కొత్త ఆవిష్కరణలు, పద్ధతులు, రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఎస్‌బిలోని పరిశోధన సంస్థ అయిన మాక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (ఎంఐహెచ్‌ఎం) ఈ కార్యక్రమంలో ప్రధాన భాగస్వామిగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, డిజిటల్ లెర్నింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుజాత కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో విద్యార్థి నాయకుల సంబరాలు



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థి సంఘాల నాయకులు



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ రంగులు జల్లుకుని ఉత్సాహంగా సందడి చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

తార్నాక, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తూ గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఎంఎస్ఎఫ్, దళిత, బహుజన విద్యార్థి సంఘాల నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని, కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున్న సంబరాలు జరుపుకున్నారు. దీంతో ఆర్ట్స్ కాలేజీ పరిసర ప్రాంతాలు విద్యార్థి సంఘాల నాయకులతో పూర్తిగా కోలాహలంగా మారాయి. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి చేసిన పోరాటాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొ.మల్లేషం, ప్రొ.గ్యార శ్రీనివాస్, ప్రొ.విజయలక్ష్మి, ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, నలిగంటి శరత్, పల్లెర్ల సుధాకర్, తాళ్ల అజయ్, వేల్పుల సంజయ్, జంగిలి దర్శన్, రాజేష్, మందరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును హర్షిస్తూ తెలంగాణ మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మిఠాయిలు పంచుకుని పెద్ద ఎత్తున్న సంబరాలు జరుపుకున్నారు.



మాదిగ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. మనోహర్, డా. రత్నం, డా. జీవన్, డా. కిరణ్, డా. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.